రోడ్డు కుంగింది.. టిప్పర్ లేచింది..

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం అనంతరానిపల్లి సమీపంలో రోడ్డుపై టిప్పర్ పరిస్థితి ఇది. కొమరోలు టు శిగరపల్లి రూట్‌లో అనంతరానిపల్లె సమీపంలో టిప్పర్ వెళ్తుండగా రోడ్డు కుంగి టిప్పర్ ముందు భాగా మొత్తం గాలిలో నిలబడింది. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. సింగిల్ రోడ్డు కావడంతో వాహన చోధకులకు ఇబ్బందిగా మారింది.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని గడియార స్తంభం వద్ద మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గతంలో కూడా పేదలకు, విద్యార్థులకు, మానసిక వికలాంగులకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారని వారిని అభినందించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సేవా సంఘం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, రెడ్డి సంక్షేమ సేవా సంఘం నియోజకవర్గ కో కన్వీనర్ కర్ణ నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు శివారెడ్డి, లక్ష్మీ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధులు నేనిస్తా...నీళ్లివ్వండి

- ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా చూడాలి
- అవసరమైన చోట నా నిధులతో పనులు చేయండి
- మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని, అత్యవసర పరిస్థితులు ఉన్నచోట తాను సొంత నిధులు ఇస్తానని నీళ్లు ఇచ్చే బాధ్యత అధికారులు చూడాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం మార్కాపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. యర్రగొండపాలెం మండలంలోని అన్ని మండలాల్లో భూగర్భజలాలు అడగంటుంతున్న పరిస్థితి అధికారులు వివరించారు. బోర్లు వేస్తె నీళ్లు వచ్చే అవకాశాలు ఉన్న చోట తక్షణమే బోర్లు వేయాలన్నారు. పెద్దదోర్నాల మండలంలో బొమ్మలాపురం, చిన్నదోర్నాలలో మూడు బోర్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పుల్లలచెరువు మండలంలో చెన్నంపల్లి, గంగవరం గ్రామాల్లో బోర్లు వేస్తామని దూరం నుంచి పైప్ లైన్ ద్వారా నీళ్లు తరలించేందుకు మా నాయకులు ఏర్పాట్లు చేస్తారని మంత్రి చెప్పారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులో సాగర్ నీళ్లు పైప్ లైన్ ద్వారా ఇస్తామని అధికారులు చెప్పటంతో గ్రామంలో కొళాయిల ఏర్పాటుకు 5 లక్షలు తక్షణమే మంజూరు చేస్తున్నామని ఆయన చెప్పారు. త్రిపురాంతకం మండలంలోని దువ్వలి, లేళ్లపల్లి గ్రామాల్లో సమస్య అధికమని అక్కడ ట్యాంకర్లతో సరఫరా చేస్తామన్నారు. యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి, గుర్రపుశాల పంచాయతీలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ట్యాంకర్లతో నీళ్లు తోలెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీళ్ల ట్యాంకర్ల బిల్లులు రాలేదని అందరు అడుగుతున్నారని అధికారులు చెప్పారు. ఈ విషయం సీఎం దృష్టిలో ఉందని ఏప్రిల్ నెలలో బిల్లులు మంజూరు చేస్తానని సీఎం హామీ ఇచ్చారని మంత్రి సురేష్ వివరించారు. సమీక్షలో డిఈ రామకృష్ణ, అన్ని మండలాల ఏఈలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

డామిట్..కథ అడ్డం తిరిగింది

- అసమ్మతికి అధిష్టానం హెచ్చరికలు
- క్రమశిక్షణా చర్యలకు కసరత్తు
- కొండెపి నియోజకవర్గంలో సరికొత్త ట్విస్ట్

విశాలాంధ్ర - శింగరాయకొండ : కొండెపి నియోజకవర్గ వైసిపిలో సరికొత్త అంకం ప్రారంభం కాబోతోంది. ఊహించని ట్విస్ట్‌తో అసమ్మతికి తెరపడనుంది. జగన్ ఇచ్చిన మాటను సైతం తోసిరాజని అసమ్మతికి ఊపిరిలూదుతున్న నాయకులకు అధిష్టానం నుండి తీవ్రమైన హెచ్చరికలు జారీ అయినట్లు సమాచారం. కొండెపి నియోజకవర్గంలోని ముఖ్యనేతలతో అధిష్టానం నిర్వహించబోయే సమావేశంలో ఈమేరకు కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఈసమావేశం ద్వారా వరికూటికి టిక్కెట్ ఖరారు చేయడంతో పాటు, అయితే వర్గాల మధ్య విబేధాలను తొలగించడం, లేదంటే అధిష్టానానికి వ్యతిరేకంగా ఉన్నవారిపై క్రమశిక్షణా చర్యలకు సిద్ధం కావడం ఈసమావేశం అసలు లక్ష్యం. ఈనేపథ్యంలో అసమ్మతి వాదుల కథ అడ్డం తిరిగిందన్న ప్రచారం ప్రస్తుతం కొండెపి నియోజకవర్గంలో ఊపందుకుంది. తెగేవరకు లాగడం ఎవరికైనా ఇబ్బందిగానే ఉంటుంది. రాజకీయాల్లో అయితే ఈపద్దతి అస్సలు కనిపించదు. ఒకే పార్టీలో ఉండే రెండు వర్గాలు ఎపుడూ ఆధిపత్యం కోసం పోరాటం చేసినా, చివరకు అధిష్టానం జోక్యం చేసుకుంటే మెత్తబడతాయి. ఎక్కడివక్కడ సర్దుకుని ఐక్యతారాగాలు అందుకుంటాయి. కానీ కొండెపి నియోజకవర్గంలోని అసమ్మతి నేతలు ఈవిషయంలో కొంత తప్పు చేసినట్లు కనిపిస్తోంది. గత కొంతకాలం వరకు బలంగానే కనిపించిన అసమ్మతికి కాలం కలిసిరాని పరిస్థితి ఏర్పడింది. ఇన్‌చార్జిగా ఉన్న వరికూటి అశోక్‌బాబు మాతృమూర్తి కోటమ్మ మృతి చెందడం, ఆకార్యక్రమానికి స్వయంగా ముఖ్యమంత్రి హాజరు కావడం... ఆసమావేశంలోనే వరికూటే రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రకటించడం అన్నీ జరిగి పోయాయి. వాస్తవానికి ఎవరు పోటీచేస్తారన్న ప్రశ్నకు జగన్ సమాధానం దాటవేసే అవకాశం ఉన్నప్పటికీ, ఎటువంటి ఆలోచన లేకుండా వరికూటికే పోటీచేసే అవకాశం ఉందని ప్రకటించిన తరువాత మిగిలిన నాయకులు ఆశలు వదులుకోవడం న్యాయం. అయితే మరుసటిరోజే అసమ్మతి నేతలు ఒంగోలులో సమావేశమయ్యారు. వరికూటి వద్దంటే వద్దు అంటూ తీర్మానించుకుని ఈ విషయంపై పోరాడాలని, అసమ్మతి నేతలందరూ కలిసి కొండెపి నియోజకవర్గంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి తమ అసమ్మతిని లోకానికి చాటాలని నిర్ణయించడం వంటి విషయాల్లో అధిష్టానం సీరియస్ అయింది. పైగా పత్రికలకు లీకులు ఇవ్వడం... కొండెపి లోని అసమ్మతిని తారాస్థాయిలో పత్రికలు ప్రచురిస్తూ ఉండటం.. ఇవన్నీ సిఎం జగన్ పర్యటన అనంతరం జరగడం పార్టీకి కొంత ఇబ్బందిగా మారింది. ఈవ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని అధిష్టానం తీర్మానించింది. దీనితో కొండెపి నియోజకవర్గ నేతలతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలని, తేదీ ఖరారు చేయాల్సిందిగా అధిష్టానం ముఖ్య నేతలను కోరింది. ఈసమావేశంలో వరికూటి పేరును ఖరారు చేయడంతోపాటు... అస మ్మతికి ఫుల్‌స్టాప్ పెట్టించి... రానున్న ఎన్నికలకు సిద్ధం చేయాలన్నది వైసిపి అధిష్టానం నిర్ణయం. ఈసమావేశాలకు హాజరు కాకపోయినా... ఇంకా అసమ్మతి కొన సాగించినా క్రమశిక్షణా చర్యలు తప్పకపో వచ్చన్నది ప్రస్తుత ప్రచారం. ఇప్పటికే రెండుసార్లు కొండెపి నియోజకవర్గంలో ఓటమి పాలైన వైసిపికి రానున్న ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గం కీలకమైనదే. ఈనేపథ్యంలో జరగనున్న ఈచర్యలు బహుశా అసమ్మతి వాదులకు చెక్ చెప్పడానికే అని వైసిపి కార్యకర్తలు బలంగా నమ్ముతున్నారు.

శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల. : మండల కేంద్రమైన పెద్దదోర్నాలలోని రామాలయం వద్ద రామాలయ ఆలయ కమిటీ, ఆధ్వర్యంలో మండల కన్వీనర్ గంట రమణా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఈ శ్రీరామ నవమి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, తనయుడు ఆదిమూలపు విశాల్, పెద్ద దోర్నాలోని శ్రీరాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదమంత్రాల మధ్య, ఆలయ మండపంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని, రంగ రంగ వైభవంగా నిర్వహించారు. రాముల వారి కళ్యాణానికి, తమ్ముంద్రు రవి, దంపతులు, వెచ్చ హర గోపాల్ దంపతులు, గజవల్లి బంగారు దంపతులు కళ్యాణంను తిలకించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం శ్రీరామనవమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండే గ్రామాలలోని రామాలయాలు భక్తుల తాకడితో కిటకిటలాడాయి. శ్రీరామ నవమి పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తూర్పు గంగవరం గ్రామంలో గల కోదండ రామస్వామి దేవాలయం నందు సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు వేలాదిగా వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. రామాలయ ఆలయ కమిటీ వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాముల వారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, గంటా గురువారెడ్డి, మల్లారెడ్డి, గాంధీ పాల్గొన్నారు.

టీడీపీతోనే వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా సాధ్యం

- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ముత్తుముల
- పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మీ ఒక్క ఓటు వేసి టిడిపిని గెలిపిస్తే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి మార్కాపురాన్ని జిల్లా ఏర్పాటు జరుగుతుందని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా 5వ రోజు గురువారం మండలంలోని ఎరుసలగుండం బచ్చలకూరపాడు సిద్దవరం కొనకనమిట్ల కొత్తపల్లి ఎదురుపాడు మీదుగా సాగిన పాదయాత్రలో మాట్లాడారు. ఈ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన గిద్దలూరు టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే ముత్తుమాల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణరెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజలు విశేష స్పందన లభిస్తుందని వైసిపి ప్రభుత్వం పశ్చిమ ప్రాంత ప్రజలనుమోసం చేసిందని వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. మీరందరూ పెద్దమనసు చేసుకొని టిడిపిని ఆశీర్వదిం చాలని కోరారు. పాదయాత్రకు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హారతులు పట్టారు. టిడిపి వర్ధిల్లాలి కందుల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిడిపి నాయకులు సువ్వా కాటమరాజు, కుందూరు కాశిరెడ్డి, వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, ముక్కాల శ్రీనివాసులురెడ్డి, బుర్రెడ్డి వెంకటే శ్వర్‌రెడ్డి, ఎం దేవిడ్, పత్ర కాంతారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

భక్తులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శివనగర్ కాలనీలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా గురువారం అల్పాహారం మదర్ సేవాసమితి సభ్యులు పంపిణీ చేశారు. న్యాయవాది పాశం పిచ్చయ్య, మదర్ సేవా సమితి సభ్యులు బేరి భాస్కర్‌రెడ్డి, వాగిచర్ల వెంకటేశ్వర్లు వారి ఆర్థిక సహాయంతో అందజేశారు. తోలుత సేవా సమితి సభ్యులందరూ స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మదర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడతూ సీతారాములా వారి జీవితం సర్వ మానవాలికి ఆదర్శ మన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవా సమితి అధ్యక్షు, కార్యదర్శులు సయ్యద్ నాయబ్ రసూల్, పసుపులేటి అరుణోధర్, ఉపాధ్యక్షులు పచ్చవ శేఖర్, పీర్ల మస్తాన్వలి, చెంచులు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, బేరి భాస్కర్ రెడ్డి, చెరుకూరి ఆంజనేయులు, కనిగిరి నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు కేతన బోయిన పెద్దన్న, చెరుకూరి కాశయ్య నారాయణ, వాటర్ ప్లాంట్ రామయ్య, కంటూ గురవయ్య, కోమటి గుంట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఒంగోలు పట్టణ వాసులకు చేరువలో రిలయన్స్ ట్రెండ్స్

విశాలాంధ్ర - ఒంగోలు : భారత దేశంలో అతి పెద్ద వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ ఒంగోలు జిల్లాలోని రాంనగర్ బి-ట్రంక్ రోడ్ ప్రాంతంలో తమ రెండొవ నూతన స్టోర్‌ని ప్రారంభించింది. 11500 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందని ఆ స్టోర్ ప్రతినిధి చెప్పారు. అలాగే ఈ స్టోర్ ఒంగోలు ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో, తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉందన్నారు. సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం అందిస్తున్నామన్నారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చునని, రూ.3999 కొనుగోలుపై వినియోగ దారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారని చెప్పారు.

కమనీయం కళ్యాణం

- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన సీతారామకళ్యాణ మహోత్సవాలు
- అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు
- పోటాపోటీగా పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సీతారాముల కళ్యాణ మహోత్సవం జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా జిల్లాలోని దేవాలయాలు ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో ముస్తాబయ్యాయి. సీతారాముల కళ్యాణాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రామాలయాల్లోని ప్రత్యేక దేవాలయాల్లో పెద్దపెద్ద వేదికలను ఏర్పాటు చేసి కళ్యాణ మహొత్సవాన్ని నిర్వహించి అన్నదానంతో పాటు స్వామివారి ఊరేగింపు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల నేతలను ప్రత్యేకంగా ఆహ్వానించి వారి చేతుల మీదుగా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ప్రతి రామాలయాల్లో కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పోటాపోటీగా వారిని ఆహ్వానించి భక్తి కార్యక్రమాల్లో రాజకీయ రంగు పులిమారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వారి ఇంటి సమీపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చారు. జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ కుటుంబ సమే తంగా పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న రామా లయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సత్య నారాయణ దిబ్బల రోడ్డులో ఉన్న రామా లయంలో ఆరు వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాపూజీ కాంప్లెక్స్‌లోని లైన్లలో కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించడం విశేషం. రాత్రికి స్వామివారి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. గత సంవత్సరంతో పోల్చు కుంటే ఈ సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

నవమి వేడుకల్లో పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి : దర్శిలో నవమి వేడుకల్లో జిల్లాపరిషత్ చైర్మన్ బుచేపల్లీ వెంకాయమ్మ స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. పొదిలి రోడ్డులోని రామాలయంలో ఆటోమొబైల్ అసోసియేషన్ దర్శి పొదిలి రోడ్‌లో ఏర్పాటు చేసిన నవమి వేడుకల్లో అదేవిధంగా 1వార్డులో కౌన్సిలర్ ఏర్పాటు చేసిన నవమి ఉత్సవల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి ఇత్తడి దేవదానం, చితలపుడి శ్రీనివాసరెడ్డి, భవనం మురళి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలోని పలు దేవాలయాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో హనుమంతునిపాడు జడ్పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు యువత జడ్పిటిసికి ఘనంగా సన్మానించి నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దద్దాల నారాయణ పానకం వడపప్పు ప్రసాదాన్ని పంచిపెట్టారు. చిన్ని గారి మహేష్, ఇండ్ల హరేంద్ర, బ్రహ్మయ్య యాదవ్, బాలు, వాసు, ఆరిఫ్, రాజశేఖర్, వంశి, కాంత్, అంకాలు, చందు, పవన్, మనోజ్, చిన్న, వాసు, కేసు సునీల్, షబ్బీర్, శంకర్ చిన్ని, అశోక్, సాయిరాం, నాని తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బేస్తవారిపేట : శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో గురువారం సీతా రాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. స్థానిక రాణిపేటలోని శ్రీ పట్టాభి సీతారాముల వారి కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వందలాదిగా భక్తులు ఆలయానికి తరలి వచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీరామాలయాలు

విశాలాంధ్ర-మార్కాపురం : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా రామాలయాలన్ని భక్తులతో కిటకిట లాడుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు శ్రీరామ నామ స్మరణతో హోరెత్తించారు. పండగ సందర్భంగా పట్టణంలోని కంభం రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయంలో శ్రీ సీతారాముల వారి స్వాములను దర్శించుకునేందుకు గురువారం వేకువజామునే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఎక్కడ చూసినా శ్రీరామ నామస్మరణతో పెద్ద ఎత్తున జపం చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం రామాలయాలలో వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు ఎంతో శ్రద్ధతో ఎండను సహితము లెక్కచేయకుండా ఆలయాల వద్ద బారులు తీరారు. భక్తులు స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం, అధ్యక్షులు నూకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి కొండయ్య, కోశాధికారి తాళ్లపల్లి ఆది నారాయణల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

దర్శి

బేస్తవారిపేట

మార్కాపురం

కొమరోలు

సీతారాముల వారికి గ్రామోత్సవం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గురువారం సీతారాముల ఉత్సవ విగ్రహానికి గ్రామంలో ఉత్సవం నిర్వహించారు. గ్రామోత్సవానికి సహాయ సహకారాలు అందించిన దాత చెన్నారెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. దాత ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

శ్రీరాముడి జీవితం మానవాళికి ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-కనిగిరి : శ్రీరామనవమి పండుగ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ స్వగ్రామమైన కొండేపి నియోజకవర్గంలోని శివపురం గ్రామంలో జగదభిరాముడు శ్రీ సీతారామ స్వాముల కళ్యాణం ఎమ్మెల్యే దంపతులు ఘనంగా జరిపారు. స్వామివారికి బుర్ర మధుసూదన్ యాదవ్ బుర్ర లక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శివపురంలో శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహొత్సవాలు నిరాటంకంగా, దిగ్విజయంగా జరుపటం సంతోషించే విషయం అన్నారు. ప్రస్తుత సమాజానికి ఆదర్శమన్నారు. జీవితంలో ఆచరించాల్సిన, సాధించాల్సిన వాటి గురించి స్వయంగా ఆచరించి చూపి పురుషోత్తముడిగా అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

కనిగిరి

140 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-కొమరోలు : మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కామురి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగిన కంటి చికిత్స శిబిరంలో చికిత్స పొంది ఆపరేషన్‌కు అర్హులైన 700 మందిలో ఈ నెల 27వ తేదీన సుమారు 150 మందికి పైగా ఆపరేషన్ కోసం తరలలించి ఆపరేషన్ అనంతరం బుధవారం రాత్రి రెండు బస్సుల ద్వారా వారిని గిద్దలూరుకు సురక్షితంగా చేర్చారు. తిరిగి గురువారం దాదాపు 140 మందిని ఆ రెండు వాహనాలలోనే గుంటూరు శంకర్ ఆసుపత్రికి తరలించారు. కొమరోలు ఎంపీపీ కామురి అమూల్య, ఎంపీటీసీ కామురి శ్రీవాస్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగిలిన వారిని రానున్న ఆదివారం ఉదయం గుంటూరు శంకర్ ఆసుపత్రికి ఈ వాహనాల్లోనే తరలిస్తామని ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు.

కమనీయంగా సీతారాముల కల్యాణం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శ్రీమతి లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ఒంగోలు లాయర్ పేట సాయి బాబా మందిరంలో గురువారం శ్రీ సీతా రామ కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కల్యాణ వేడుకలలో పాల్గొని స్వామి వారి అమ్మవారి ఆశిస్సులు అందుకున్నారు. సాయి బాబా ఆలయం ట్రస్ట్ సభ్యులు శిద్దా రాఘవరావు దంపతులకు ఘన స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి స్వయంగా భక్తులకు పదార్థాలు వడ్డించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు షిర్డీ సాయి బాబాని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి బాబా మందిర ప్రాంగ ణంలో ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా అలంకరించిన సీతారామ కల్యాణ వేదిక వద్ద శ్రీ సీతారామ కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. వేద పండితులు నేలబోట్ల సదా శివయ్య పండితుల బృందం శిద్దా రాఘవరావు దంపతులచే కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహింపచేశారు. శిద్దా రాఘవరావు దంపతులు సీతారామ స్వామి కల్యాణం పునస్కరించు కొని స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు, రజిత యజ్ఞోపవేతం,ప్రత్యేక ముత్యాల తలంబ్రాలు, పూలు, పండ్లు,లక్ష్మణ స్వామి,రామ భక్త హనుమాన్ స్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, శ్రీ రామ జపం, భక్తుల సందడి నడుమ జగదభి రాముని కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం ప్రధాన ఘట్టం మంగళ సూత్ర ధారణ అత్యంత కన్నుల పండువలా నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు సీతారామ స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సమర్పించడంతో శ్రీ రామ నామ జపంతో కల్యాణ వేదిక మార్మోగింది. కల్యాణ మహోత్సవం వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ మహోత్సవం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు మాట్లాడుతూ సాయి బాబా మందిరంలో జరిగిన శ్రీ రామ నవమి సందర్భంగా నిర్వహించిన సీతారామ కళ్యాణంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శ్రీ రామ చంద్రుని కృపతో సమస్త మానవాళి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ రామ చంద్రుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ ట్రస్ట్ సభ్యులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు, వేద ఆశీర్వదాలు అందచేసారు.

సీతారాముల కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ కోదండరామస్వామి 38వ కళ్యాణ మహెూత్సవంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొన్నారు. శ్రీ.సీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామీ వార్లను కదిరి బాబురావు దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరావు, కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్ధసారధి, రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పిడుగు బాబురావు, ఇరగని చలపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

హిందుస్థాన్ ఉత్తమ డిస్ట్రిబ్యూటర్‌గా పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : హిందుస్తాన్ ఉత్పత్తులను అత్యధికంగా సేల్స్ చేసిన డిస్ట్రిబ్యూటర్, శ్రీ సాయి ఏజెన్సీస్ ప్రొప్రైటర్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం విజయవాడలోని తాజ్ హెూటల్ నందు జరిగిన కార్యక్రమంలో హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ మనీష్ స్వాఫ్, అరవింద్ రామచంద్రన్‌లు ఉత్తమ డిస్ట్రిబ్యూటర్‌గా అవార్డు ఇచ్చి రాంబాబును శాలవతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హిందూస్తాన్ యూనీ లీవర్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగులు నందన్, రామచంద్రయ్య, రాజేంద్రప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-పామూరు : కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలి, గ్రాడివిటీ, పని భద్రత కల్పించాలి, రాజకీయ వేధింపులు ఆపాలి, సకాలంలో వేతనాలు చెల్లించాలని, లేబర్ కోడ్స్ రద్దు తదితర సమస్యలపై కార్మికులు పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమానికి హాజరు కావాలిని సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్మికుల ఉద్దేశించి హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో ప్రజలు, కార్మికులు, రైతులు కర్షకులపై భారాలు పెంచి కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ దేశ సంపదను అప్పనంగా దోచు కుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కొమ్మలపాటి మాల్యాద్రి, షేక్ అల్లా బక్షు, పంచాయతీ కార్మికులు ప్రకాశం, మాలకొండయ్య పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. పట్టణంలోని రాచూరు వారి వీధిలో, సిఎస్పురం రోడ్డు లోనీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. దేవస్థానాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానాలు నిర్వహించారు. సిఎస్పురం రోడ్డులోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గంగసాని హుసేన్‌రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, శివాజీ, సునీల్, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నాడు శ్రీరామనవమి వేడుకలను వైభవంగా చేసు కున్నారు. విష్ణు ఆలయాల్లో సీతారాములకు కల్యాణోత్సవాలని అత్యంతంగా వైభవంగా నిర్వహించారు. ప్రజలు ఇళ్లల్లో వడపప్పు పానకాలతో నైవేద్యాలు చేసి తమ భక్తులను చాటుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలు నవమి ఉత్సవాలను సంతోషంగా వైభవంగా చేసుకున్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, వారి సతీమణి రజిని పాల్గొని సీతారాముల కళ్యాణం వేడుకలు వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి వారి చేతుల మీదుగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, వెన్న శ్రీనివాస్‌రెడ్డి, సానికొమ్ము రమణారెడ్డి, మాజీ సర్పంచ్ బాల గురవయ్య, జెట్టి బోయిన వెంకటేశ్వర్లు, నాగూరి కోటయ్య, సర్పంచ్ వేసు, యలనాటి చిన్నకోటయ్య, ఎస్కేల్, మరియబాబు, రూబెన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కళ్యాణ వేడుకల్లో ఉగ్ర దంపతులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కనిగిరి టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు వారి సతీమణి డాక్టర్ ముక్కు కవిత పాల్గొని సీతారాముల కళ్యాణం వేడుకలు వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి వారి చేతుల మీదుగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మరహరి నరసయ్య, రఘునాథ కాశిరెడ్డి, బ్రహ్మంగౌడ్, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మాసెపోగు యర్రయ్య,కూడలి దశరథ, కూడలి రోశయ్య, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, సానికొమ్ము వెంక టేశ్వరరెడ్డి, వెంకటనారాయణ, బాల వెంకటేశ్వర్లు, వెంకట రమణ, కుందురు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మాదాసి వెంకయ్య

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం యం నిడమాలూరు గ్రామం అరుంధతి నగర్ నందు పల్లెపోగు వారి వివాహ వేడుకలలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకులు రమణారెడ్డి, మన్నం హరిబాబు, వరుణ్ దేవిడ్, మాధవరావు, శ్రీనివాసరావు, సునీల్, వేణు, చొప్పర శివ ఆశీర్వదించారు.

శ్రీరామనవమి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని రామాలయాల్లో నవమి వేడుకలు కన్నుల పండగగా గురువారం నిర్వహించారు. అందులో భాగంగా టంగుటూరులోని బ్రాహ్మణ బజార్లో ఉన్న రాముల వారి ఆలయంలో కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం అనంతరం భక్తులకు పానకం వడపప్పు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా అంబేద్కర్ నగర్లోని రామాలయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బెల్లం కోటయ్య ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతేగాకుండా ఆయనతో పాటు మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి తెలుగు దేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ముత్తుముల

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని, చౌక్ సెంటర్‌లో సాయిబాబా షాపింగ్ మాల్ యజమాని ఐతా కృష్ణ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి. అనంతరం కంభం పట్టణ ప్రజలకు మరియు నియోజకవర్గ ప్రజలకు ఆయన శ్రీ రామనవమి శు భాకాంక్షలు తెలిపారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ వేసవి తాపానికి బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతో మందికి దప్పిక తీరుస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన తెలుగదేశం పార్టీ నాయకులతో కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన రామాలయాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం శ్రీరామనవమి పర్వ దినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. ఉదయం నుండే గ్రామా లలోని రామాలయాలు భక్తుల తాకిడితో కిటకిట లాడాయి. మండల కేంద్రమైన తాళ్లూరు, శివరాంపురం, విఠలాపురం, కొత్తపాలెం, మాధవరం, తూర్పు గంగవరం, బెల్లంకొండ వారి పాలెం, దోసకాయలపాడు, కొర్రపాటి వారి పాలెం, లక్కవరం, తోట వెంగన్నపాలెం, రామభద్రాపురం, నాగంబొట్లవారిపాలెం, వెలుగువారిపాలెం, బొద్ధి కూరపాడు, చింతలపాలెం తదితర గ్రామాలలోని రామాలయాలు, వైష్ణవ దేవాలయాలలో శ్రీరామనవమి పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తూర్పు గంగవరం గ్రామంలో గల కోదండ రామస్వామి దేవాలయం నందు సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పరాంకుశం పవన్ సాయి, ఎస్. హెచ్ ప్రసాదు, ఎస్. సీతారామ దీక్షితులు, ఎస్ శ్రీనివాస దీక్షితులు, పి.సీతారామాచార్యులు తదితర వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సీతారామ కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు వేలాదిగా వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారు 16 రోజుల ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేశారు.

కనుల పండువగా కల్యాణం

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా గురువారం ప్రజలు జరుపుకున్నారు. స్థానిక శివాజీనగర్, రైల్వే క్వాటర్స్ తదితర దేవాలయాల్లో పండితుల వేద మంత్రాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పలువురు దంపతులు పీటలపై కూర్చుని సీతా రాముల కళ్యాణం జరిపించారు. వచ్చిన భక్తులకు పానకం, వడపప్పును ప్రసాదాలుగా అందించారు, ఆయా దేవాలయాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కేజీబీవీలో 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక కస్తూరిబా గాంధీ గురు కుల పాఠశాలలో ఈ ఏడాది నూతనంగా ఇంటర్ తరగతులు ప్రారంభించినట్లు ప్రత్యేకాధికారి అరుణ తెలిపారు. ఏప్రిల్ 20వ తేది వరకు ఇంటర్ మొదటి సంవత్సరానికి మరియు 6వ తరగతి బాలికలకు 40 సీట్లు చొప్పున దరఖాస్తులు చేసు కోవచ్చన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాప్ అవుట్, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అరుణ తెలిపారు.

'మానవత' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : వరికుంటపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన చిందే శ్రీనివాసులు కుమారుడు బాలాజీ ఆటలాడుతూ తీవ్రంగా గాయ పడ్డారు. వైద్యశాలలో పలు శస్త్ర చికిత్సలు అనంతరం కోలుకుంటున్నాడు. మానవత సంస్థ తరుపున రూ.5000లు ఆర్థిక సాయం ను బాలుడు తల్లిదండ్రులకు చెక్కు రూపేనా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత శాఖ అధ్యక్షులు ఆకుల మాల్యాద్రి, కన్వీనర్ వెంది దండి వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ శ్యాకు నాగేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు వై.వి. సుబ్బయ్య, తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు, నాగేశ్వర రావు,గురవయ్య,వెంకటేశ్వర్లు, గౌస్ బాషా, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కల్యాణం

విశాలాంధ్ర-చీమకుర్తి : పట్టణంలోని గాంధీనగర్ నందు గల కోదండ రామాలయం, కోటకట్ల బజారులోని శ్రీ ప్రసన్నంజనేయ నిత్య రామ నామ క్షేత్రం నందు శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆలయ పండితుల ఆధ్వర్యంలో సీతా రామ కల్యాణ మహో త్సవములను ఘనంగా

నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద రామా లయం శిద్దా వారి బజారు లోని శ్రీ కోదండ రామాలయం అలాగే పట్టణంలోని అనేక ప్రాంతాలలోని దేవాలయాల వద్ద చలువ పందిళ్ళు వేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గాంధీనగర్‌లోని రామాలయం వద్ద జరిగిన సీత రామ కళ్యాణానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఏఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నారాయణ చిరంజీవి గంధం కోటేశ్వరావు, సిద్ది వెంకటేశ్వర్లు, గుండా రమేష్ గచుంచు పెద్దసుబ్బయ్య, కోటా రాములు, చుంచు శ్రీను, శీలం కోటేశ్వరావు, కాసుల యానాది శెట్టి దొంతు రాంబాబు కోటకట్ల బజారు ఆలయ నిర్వాహకులు తాటికొండ వవన్ మారుతి రామ్ తాటికొండ యోగే శ్వరావు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రామ్ విగ్రహానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-మార్కాపురం : భారత మాజీ ఉప ప్రధానమంత్రి, దళిత ముద్దుబిడ్డ స్వర్గీయ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పట్టణంలో స్థలం కేటాయించాలని గురువారం శాసనసభ్యులు కెపి నాగార్జునరెడ్డికి బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. బాబీ, యమ్. ఉత్తమ్ కుమార్, కాశీ రావు, సంజీవ్, ప్రభాకర్ రావు, ముసలయ్య, ప్రేమ్ కుమార్, కుమార్, ఏలియా, పోలయ్య, ఆదం, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పామూరు విద్యార్థికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-పామూరు : నంద్యాలలోని శాంతిరాం మెడికల్ కాలేజిలో ఎంబిబిఎస్ చదువుతున్న పువ్వాడి అభినవ మణికంఠ శేషాద్రికి గోల్డ్ మెడల్ లభించింది. బుధవారం కాలేజీలో జరిగిన డాక్టర్ పట్టా ప్రధానోత్సవ

కార్యక్రమంలో పువ్వాడి అభినవ మణికంఠ శేషాద్రి డాక్టర్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్‌ను అందుకున్నారు.

కల్యాణానికి పట్టువస్త్రాలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడులోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవముగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ సభ్యులు పచ్చావా వెంగయ్య, గడ్డం వెంకటరత్నం ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు విట్టపు కుమారస్వామి మంత్రో త్సవ నడుమ తిరివీది కేశవరావు లక్ష్మీ దంపతులు పీటల మీద కూర్చుని సీతారాముల కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక

సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారాపనేని చంద్రశేఖర్ కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, దారపనేని చిన్న చెన్నయ్య, రాజా, నూతంగి నారాయణ రావు అండ్ బ్రదర్స్, తిరివీధి జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, గడ్డం వెంకటరత్నం, గడ్డం శ్రీనివాసులు, దారపనేని, నూతంగి, తిరివీధి, గడ్డం, మేడసాని, ధనియాల వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రామదండు ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర

విశాలాంధ్ర-మార్కాపురం : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రామదండు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీ రామ్ శోభాయాత్ర కార్యక్రమం భక్తుల కోలాహాల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో రామదండు సభ్యులు పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం నుండి జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మోటార్ సైకిల్ పై యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో భాగంగా సభ్యులు పట్టణంలో వున్న 9 శ్రీరామ ఆలయాలను సందర్శించి అనంతరం తిరిగి శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి చేరుకొనుంది. ఈ కార్యక్రమంలో రామదండు కమిటీ సభ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, ఐ రంగస్వామి గౌడ్, దేవిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు ప్రసంగించారు. రామదండు సభ్యులు పిఎల్‌పి యాదవ్ మాట్లాడుతూ అంతర్జాతీయ సమాజానికి ఆదర్శ పురుషుడు శ్రీరామచంద్రుడని అటువంటి త్యాగశీలి పర్వదినం సందరరేగా రామదండు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో శోభాయాత్రకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు పిఎల్పీ కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మద్ది శెట్టి శ్రీధర్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని భీమవరం గ్రామంలో శ్రీ సీతా సమేత కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో దర్శి వైయస్సార్సీపి నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా సమేత రామ్ కోదండ రామస్వామి కళ్యాణంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ పూజారులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకి రామయ్య, భీమవరం గ్రామ సర్పంచ్ అన మలమూరి సుజాత వెంకటరావు, వైసీపీ మండల యువ నాయకులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, ముళ్ళమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రెడ్డి, ఉల్లగల్లు సర్పంచి జనమాల నాగేంద్ర పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామస్వామిని దర్శించుకున్న శ్రీధర్

విశాలాంధ్ర-దర్శి : స్థానిక గాంధీనగర్‌లోని కోదండ రామస్వామి దేవాలయంలో నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి నాయకులు మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు శ్రీధర్ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. నిర్వాహకులు శ్రీధర్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమం నగర పంచాయితీ కౌన్సిల్ సభ్యులు మోహన్‌రెడ్డి, బాబు, ఎఎంసి చైర్మన్ వైవి సుబ్బయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కేసరి రాంగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.